క్లుప్తంగా

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



యాదమరి ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు

యాదమరి: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా యాదమరి ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలలో పాఠశాల హెచ్‌ఎం గిరిరాజ, గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు చేపట్టారు. డ్రాయింగ్ మాస్టర్ దామోదర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఈ-క్రాప్ నమోదు పత్రాలు



ఈ-క్రాప్ నమోదు పత్రాలను అందజేస్తున్న ఏఓ

గుడిపాల: ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు ఆ నమోదు పత్రాలు అందజేస్తున్నట్లు వ్యవసాయాధికారి మాధవి తెలిపారు. గురువారం గుడిపాలలో రైతులకు ఈ-క్రాప్ నమోదు పత్రాలు అందజేసి ఆమె మాట్లాడారు. ఈ-క్రాప్ నమోదు పత్రాల్లో రైతుల వివరాలు ఉంటాయని, రైతు సాగు చేసిన పంటలను బట్టి అందులో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ యోగప్రియ పాల్గొన్నారు.

వినాయకుని సేవలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి



రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి తీర్థ ప్రసాదాలు అందిస్తున్న సూపరింటెండెంట్ కోదండపాణి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ప్రేమచంద్రారెడ్డి దర్శించుకున్నారు. గురువారం సాయంత్రం ఆయన కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులతో ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఐరాల మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆండారెడ్డిపల్లెలో కాళికాదేవి ఆలయ కుంభాభిషేకం



ఆండారెడ్డిపల్లెలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బంగారుపాళెం: మండలంలోని ఆండారెడ్డిపల్లెలో గురువారం కాళికాదేవి ఆలయ కుంభాభిషేకం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మాజీ సమితి అధ్యక్షుడు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసీరామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ



స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డీఐఓ రవిరాజు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని పలు స్కానింగ్ సెంటర్లను గురువారం డీఐఓ రవిరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. చట్టవిరుద్ధంగా స్కానింగ్ చేయరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ జార్జ్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పోటీలు

చిత్తూరు కార్పొరేషన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముందస్తు పోటీలను గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను సీఎం చేసుకుందాం



చిత్తూరు రూరల్: బీఎన్‌ఆర్‌పేటలో జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



బంగారుపాళెం: బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, నాయకులు

చిత్తూరు రూరల్: ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు చాటిచెప్పాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. చిత్తూరు మండలం బీఎన్‌ఆర్‌పేటలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్నారన్నారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు లాంటి కాక్రమాలను పూర్తి చేశారన్నారు. గడిచిన నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ వివరించేలా కార్యాచరణ రూపొందించారన్నారు. ఊరూరా జెండా ఆవిష్కరించి రాత్రి అక్కడే బస చేస్తామన్నారు. మరుసటి రోజు గ్రామంలోని ప్రధాన సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ త్యాగరాజులు, వైస్ ఎంపీపీ జయరాం, ఎంపీటీసీ సుదర్శన్, ప్రతిమారెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మునిరత్నం, నాయకులు కోటీశ్వర నాయుడు, రాబర్ట్, దిలీప్, జయశంకర్, క్రిష్ణమూర్తి శెట్టి, జయపాల్, వెంకటేష్, ధర్మారెడ్డి తదితరులు పాల్గన్నారు.

చిత్తూరులో..

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. స్థానిక మురకంబట్టు, రామ్‌నగర్‌కాలనీలో పర్యటించారు. తొలుత ఆ డివిజన్లలోని సచివాలయంలో పథకాల డిస్‌ప్లే బోర్డులను ప్రారంభించారు. అనంతరం కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. మురకంబట్టు డివిజన్‌కు సంక్షేమం, అభివృద్ధి పరంగా రూ.12 కోట్లు, రామ్‌నగర్‌కాలనీ డివిజన్ రూ.10 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అనంతరం తటస్తులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర అధ్యక్షులు జ్ఞానజగదీష్, టిమ్ము, నగర సచివాలయ కన్వీనర్లు రాంగణేష్, కిరణ్, కార్పొరేటర్లు నవీన్, సయ్యద్, ఆలీ, పూర్ణ నాయకులు అప్పు, మున్నా, సయ్యద్‌బాషా, చాన్‌బాషా, అల్తాఫ్, వాసు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మైనగుండ్లపల్లెలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన పార్టీ నాయకులు

గుడిపాలలో..

గుడిపాల: ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని తెలియజేయాలని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం గుడిపాల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ల ప్రతి ఇంటికీ ఎంత లబ్ధి చేకూరిందో బుక్‌లెట్ల ద్వారా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తెలియజేస్తారన్నారు. కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని ఆయన తెలియజేశారు. అనంతరం పల్లెలో బస చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, వైఎస్సార్ సీపీ నాయకులు జనార్దన్, సాయిక్రిష్ణ, శిలంబరసన్, రజనీకాంత్, శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు...

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరు నగరం సత్యనారాయణపురం డివిజన్‌లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు, రూరల్ మండలం చెర్లోపల్లె, గుడిపాల మండలం చీలపల్లె పంచాయతీలలో సాయంత్రం 4-5 గంటలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

జనరంజక పాలన కోసం జగనన్నే రావాలి

బంగారుపాళెం: జనరంజక పాలన అందించేందుకు మళ్లీ రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని తిమ్మోజుపల్లె గ్రామ సచివాలయంలో గురువారం సాయంత్రం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం ఆవరణలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగన్నరేళ్లలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీటవేసి అనేక పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సచివాలయ పరిధిలోని పంచాయతీలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు, కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. కరోనా సంక్షోభంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల ప్రకారం అందరికీ పథకాలను వర్తింపజేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గురించి తెలియజేయాలన్నారు. అనంతరం తిమ్మోజుపల్లె గ్రామంలో వైఎస్ఆర్ సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచులు రేఖ, భారతి, ఉపసర్పంచ్ భగత్‌రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ అహ్మద్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: మండల కేంద్రమైన పూతలపట్టులో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. పూతలపట్టు సచివాలయం-1లో గురువారం సాయంత్రం సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును నాయకులు ఆవిష్కరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కరపత్రాలతో ర్యాలీ నిర్వహించి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పెను గొండ పరిశీలకులు తలుపులపల్లె బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, నాయకులు రాజారత్నంరెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మాసిలామణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్ వలీ, షణ్ముగం, సింగిల్‌విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ గౌరి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి కోసం జగనే కావాలి

యాదమరి: రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే దేశంలోనే ఆయనలా అభివృద్ధి చేసిన వారు ఎవరూ లేరని జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జంగాలపల్లె పంచాయతీలోని సచివాలయం వద్ద గ్రామీ ప్రజలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్నను గెలిపించుకొని సీఎంగా చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీపీ సురేష్‌బాబు, నాయకులు మనోహర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం అందాలంటే జగనన్న రావాలి

ఐరాల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి(బుజ్జిరెడ్డి) అన్నారు. స్థానిక సచివాలయంలో గురువారం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో మా నమ్మకం నువ్వే జగన్, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ మోహన్, మండల సచివాలయ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, వైస్ సర్పంచ్ బద్రి, పార్టీ నేతలు ధనచంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, మురళి, పురుషోత్తం, సుధీర్, రవిరెడ్డి పాల్గొన్నారు.



గుడిపాల: మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి



కె.పట్నంలో జగనన్న కిట్లు పంపిణీ



సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

తవణంపల్లె: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంను చేయడమే లక్ష్యమని వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు సి.హరిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కె.పట్నం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు సీఎం జగనన్నకు అండగా నిలవాలన్నారు. మైనగుండ్లపల్లెలో వైఎస్ఆర్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్, ఈఓపీఆర్‌డీ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దేవిక, చంద్రశేఖర్, మైనగుండ్లపల్లె సర్పంచ్ దీప, నాయకులు గాంధీబాబు, పరమేశ్వర రెడ్డి, రమణారెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, కిషోర్ రెడ్డి, మధుకుమార్,వరప్రసాద్ రెడ్డి, సుకేష్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, విక్కీరెడ్డి, సుధాకర్, డేవిడ్, జగన్నాధరెడ్డి, సాయిరెడ్డి, మధుకుమార్ రెడ్డి, కోదండ, హరీష్ పాల్గొన్నారు.



కరపత్రాలను చూపిస్తున్న నాయకులు



జంగాలపల్లెలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

పేదలకు అండగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'



జగనన్న కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద

చిత్తూరు అర్బన్: పేదలకు అండగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్థానిక మిట్టూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే, మేయర్ అముద ప్రారంభించి అక్కడి సేవలను పరిశీలించారు. అనంతరం చికిత్స చేసుకున్నవారికి మందులు, మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అనుమతులు తీసుకోవాలి



టపాకాయల విక్రయదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ హనుమంతు నాయక్

యాదమరి: మండల పరిధిలో టపాకాయలు విక్రయించేవారు అనుమతులు తీసుకోవాలని తహసీల్దార్ హనుమంతు నాయక్ కోరారు. మండల పరిధిలో టపాకాయలు విక్రయించే వారితో సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో మూడు దుకాణాలకు టపాకాయలు విక్రయించడానికి అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. వీరు అన్ని జాగ్రత్తలు తీసుకొని విక్రయించాలని కోరారు. యాదమరి మండల పోలీసులు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి



189 కొత్తపల్లెలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

గుడిపాల: గ్రామాల్లో వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని 104 వైద్యాధికారి పవన్ అన్నారు. గురువారం 189కొత్తపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాల ముంగిటకే వైద్యసేవలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం 84 మందికి చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సునీత, సోనియా, ఎలవతి పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో న్యాయ సేవా దినోత్సవం

పలమనేరు: పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో న్యాయ సేవా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అడిషనల్ పీపీ రంజింత్‌షా హాజరై మాట్లాడారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టాన్ని అమలు చేసిన రోజున ఈ దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లు.. పరిష్కార వేదికలు



మాట్లాడుతున్న వాసుదేవరావు

పుంగనూరు: లోక్ అదాలత్‌లను పరిష్కార వేదికలుగా మార్చుకుని ప్రజలు తమ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు కోరారు. గురువారం న్యాయసేవా దినోత్సవం పురస్కరించుకుని కోర్టు ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధుతో కలసి నిర్వహించారు. వాసుదేవరావు మాట్లాడుతూ, కక్షిదారులు రాజీధోరణిలో కేసులు పరిష్కరించుకోవడం మంచిదన్నారు. దీనివలన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్‌లో రాజీకి అనువైన కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గల్లా శివశంకర్‌నాయుడు, న్యాయవాదులు వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధు

విద్యార్థినులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఆమె అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.న్యాయవాదులు ఆనందకుమార్, వీరమోహన్‌రెడ్డి, మహమ్మద్ నూరి, ప్రిన్సిపల్ గాయత్రి పాల్గొన్నారు.

11న విశ్వరూప మహాసభ

రొంపిచెర్ల: ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు మాదిగలు పెద్దసంఖ్యలో తరలి రావాలని మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సభకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మాదిగల కు అనుకూలంగా ఆయన ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. దళిత సంఘ నాయకులు రఘునాథ్, హరిప్రసాద్, రమణ, ఆటో రాము, లక్ష్మయ్య, నాగరాజ, రవి, దొరస్వామి పాల్గొన్నారు.